RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | గురువారం, ఆగస్టు 27, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 119 | పేజీలు: 8 | వెల : రూ.1



అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం..

## ముగ్గురు తెలంగాణ యువకుల దుర్మరణం

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సన్నాహాలు ముమ్మరం

### పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా కమిటీల బలోపేతం.. ప్రత్యేక వార్‌రూమ్ ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 26 (వాయిస్ టుడే): తెలంగాణ రైజింగ్--ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలను ముమ్మరం చేసింది. మహాత్మా పూలే ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో సమ్మిట్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సమావేశంలో పాల్గొన్నారు. సమ్మిట్ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలను నిపుణులు, కీలక ప్రభుత్వ అధికారులతో మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. సమ్మిట్ ఏర్పాట్లు, సమన్వయం, తక్షణ నిర్ణయాల కోసం ప్రత్యేక వార్‌రూమ్ ఏర్పాటు చేయడంపై కూడా చర్చించారు.

**పెట్టుబడుల కోసం దేశ, విదేశాల్లో రోడ్‌షోలు**

గ్లోబల్ సమ్మిట్‌కు దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులను పెద్ద ఎత్తున ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా దేశంలోని ప్రధాన నగరాలతో పాటు విదేశాల్లోనూ రోడ్‌షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులకు ఆహ్వానాలు పంపే ప్రక్రియను వేగవంతం



చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వివిధ సంస్థలతో కుదిరిన అవగాహన ఒప్పందాలు (వీశీఖం) ఎంతవరకు కార్యరూపం దాల్చాయన్న అంశంపైనా సమావేశంలో సమీక్షించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్ర పారిశ్రామిక విధానాలు, మౌలిక వసతులు, వివిధ రంగాల్లో అందుబాటులో ఉన్న అవకాశాలను ప్రపంచ పెట్టుబడిదారులకు వివరించి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే గ్లోబల్ సమ్మిట్ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

## పోలవరం వద్ద గోదావరికి పోటెత్తుతున్న వరద.. 48 గేట్లు ఎత్తివేత



## పేపర్ లీక్ ఆరోపణలు.. మహారాష్ట్ర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రిక్రూట్‌మెంట్ రద్దు




# కోదాడ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- ప్రైవేట్ బస్సు బీభత్సం.. ఆరుగురు దుర్మరణం..
- నిలిచిపోయిన ట్రాలీ లారీని వెనుక నుంచి ఢీకొట్టిన బస్సు
- మృతుల్లో ఐదుగురు మహిళలు.. ముగ్గురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు
- హెచ్చరిక బోర్డులు లేకపోవడమే ప్రమాదానికి కారణమా?



కోదాడ: హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దోరకుంట సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 42 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి ఏలూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. రోడ్డుపై ప్రమాదానికి గురై డివైడర్‌పై సగం నిలిచిపోయిన ట్రాలీ లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. లారీలో ఉన్న ఇనుప పిల్లర్లు

(మిగతా 2వ పేజీలో)



# ఒలింపిక్స్-2026పై సీఎం ఫోకస్..

- తెలంగాణ క్రీడాకారులకు గ్లోబల్ ట్రైనింగ్.. కేఎన్ఎస్‌యూతో ఒప్పందం
- ప్రపంచస్థాయి శిక్షణతో తెలంగాణ అథ్లెట్లకు కొత్త అవకాశాలు
- స్పోర్ట్స్ సైన్స్, హైపెర్ఫార్మెన్స్‌పై కేఎన్ఎస్‌యూతో ఒప్పందం
- ఒలింపిక్స్ కోసం ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యం

హైదరాబాద్: తెలంగాణ క్రీడారంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. యువ క్రీడాకారులకు అత్యున్నత స్థాయి శిక్షణ అందించడంతో పాటు.. ప్రపంచస్థాయి క్రీడా ప్రమాణాలను రాష్ట్రంలో అందుబాటులోకి తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

# నేపాల్‌లో ప్రకృతి విలయం!

- మెరుపు వరదల్లో 157 మందికిపైగా మృతి
- 750 మందికిపైగా గల్లంతు
- గల్లంతైన వారిలో 133 మంది భారతీయులు
- వందలాది ఇళ్లు, వంతెనలు, రహదారులు ధ్వంసం
- సహాయక చర్యల్లో నిమగ్నమైన నేపాల్ సైన్యం
- బాధితులకు అన్ని విధాలా సాయం : ప్రధాని మోదీ

కఠ్మాండు/న్యూఢిల్లీ: హిమాలయ దేశం నేపాల్‌లో ప్రకృతి ప్రకోపం బీభత్సం సృష్టించింది. భూకంపం ధాటికి కొండచరియలు విరిగిపడటంతో పాటు హిమానీనదాల మంచు భారీగా నదుల్లోకి చేరింది. దీంతో భోటెకోశి నది ఒక్కసారిగా ఉప్పొంగి మెరుపు వరదలకు దారితీసింది. రాసువా, ధాడింగ్ సహా పలు జిల్లాల్లో వరదలు విధ్వంసం సృష్టించాయి. స్థానిక మీడియా కథనాల ప్రకారం 157 మందికిపైగా మృతి చెందగా.. 750 మందికిపైగా ఆచూకీ లేకుండా పోయారు. బుధవారం ఉదయం టిబెట్ సరిహద్దులోని కొడారీ ప్రాంతంలో 4.4 తీవ్రతతో భూకంపం

(మిగతా 2వ పేజీలో)



## ఇక రాష్ట్రమంతటా ‘సంజీవని’.. సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- జనవరి 1 నుంచి ఏపీలో ‘సంజీవని’ ప్రాజెక్టు అమలు
- కుప్పం, చిత్తూరులో విజయవంతం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ
- ఏఐ, డిజిటల్ హెల్త్ రికార్డులకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం ఆదేశం
- ప్రజల ఆరోగ్య సమాచారానికి పూర్తి భద్రత, గోప్యత
- కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యం





## కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమంగా సాగితే.. రేవంత్ పాలన భూముల వ్యాపారంగా సాగుతోంది: హరీశ్

- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందన్న హరీశ్
- పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను అమ్మేస్తున్నారని ఆరోపణ
- లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొంటున్నారని మండిపాటు

## డిప్యూటీ సీఎం, ఉత్తమ్‌తో కొండా మురళి భేటీ.. కుమార్తె వివాదంపైనే చర్చ?

- కుమార్తె వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న సమావేశం
- మంత్రి సురేఖపై చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ సంఘం సిఫార్సు చేసినట్లు ప్రచారం
- పార్టీ మారేది లేదన్న కొండా మురళి
- గాంధీ కుటుంబంపై పూర్తి విశ్వాసం ఉందని వెల్లడి



వాయిస్ ఆఫ్ ప్రజలు

గురువారం, ఆగస్టు 27, 2026

# నేపాల్‌లో ప్రకృతి విలయం!

సంభవించింది. భూమికి 77 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వీటి ప్రభావంతో హిమాలయ ప్రాంతంలోని కొండచరియలు విరిగిపడ్డాయి. కొండలపై ఉన్న హిమానీనదాల భారీ మంచు భోటెకోశి నదిలోకి జారిపడటంతో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. దీంతో నది ఉగ్రరూపం దాల్చి లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. వందలాది ఇళ్లు, దుకాణాలు, వంతెనలు, రహదారులు, జలవిద్యుత్ ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. కీలకమైన 42 కిలోమీటర్ల బేత్రావతి--రసువాగఢి రహదారి సైతం కొట్టుకుపోయింది.



### పర్యాటకులే అధికం

నేపాల్ పర్వత ప్రాంతాలను సందర్శించేందుకు వెళ్లిన పర్యాటకులు కూడా ఈ విపత్తులో చిక్కుకున్నారు. గల్లంతైన వారిలో 133 మంది భారతీయులు, 37 మంది ప్రవాస భారతీయులు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, మలేసియా, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్, దక్షిణ కొరియాకు చెందిన పర్యాటకుల ఆచూకీ కూడా లభించలేదని నేపాల్ పర్యాటక అధికారులు తెలిపారు. కైలాస్--మానస సరోవర్ యాత్రకు వెళ్లిన 77 మంది భారతీయుల జాడ కూడా తెలియకపోవడంతో వారి కుటుంబాల్లో ఆందోళన నెలకొంది.

### భారత్ అప్రమత్తం

నేపాల్‌లో పరిస్థితిపై భారత్ ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రధాని మోదీ నేపాల్ ప్రధాని బాలేంద్రతో ఫోన్‌లో మాట్లాడి సానుభూతి తెలిపారు. విపత్తు సమయంలో నేపాల్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అత్యవసర సామగ్రి, ఔషధాలు, ఆహారాన్ని తరలించేందుకు భారత వాయుసేన విమానాలను సిద్ధం చేశారు. నేపాల్ వరదల ప్రభావం గండక్ నదిపై పడే అవకాశం ఉండటంతో బిహార్, ఉత్తరప్రదేశ్‌లోనూ అప్రమత్తత ప్రకటించారు. నదీ పరీవాహక ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

### యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు

నేపాల్ సైన్యం, పోలీసులు, సాయుధ పోలీస్ బలగాలు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. హెలికాప్టర్లు, డ్రోన్లతో గాలింపు కొనసాగుతోంది. త్రిశూలి ప్రాంతంలో హెలికాప్టర్ల ద్వారా పలువురిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇప్పటివరకు సుమారు 300 మందిని రక్షించినట్లు నేపాల్ ప్రధాని తెలిపారు. అయితే పర్వత ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు కొట్టుకుపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతోంది.

# ఇక రాష్ట్రమంతటా 'సంజీవని': సీఎం చంద్రబాబు

**జనవరి 1 నుంచి ఏపీలో 'సంజీవని' ప్రాజెక్టు అమలు**

**కుప్పం, చిత్తూరులో విజయవంతం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ**

**ఏఐ, డిజిటల్ హెల్త్ రికార్డులకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం ఆదేశం**

**ప్రజల ఆరోగ్య సమాచారానికి పూర్తి భద్రత, గోప్యత**

**కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యం**

ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ 'సంజీవని' ప్రాజెక్టును జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుప్పం, చిత్తూరు నియోజకవర్గాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ ప్రాజెక్టు అద్భుతమైన ఫలితాలు ఇవ్వడంతో, దీనిని రాష్ట్రమంతా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన 90 రోజుల కార్యాచరణ ప్రణాళికను అధికారులు సీఎంకు వివరించారు. ఈ సమీక్ష సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత ఆరోగ్య సేవలు, ప్రతి పౌరునికి డిజిటల్ హెల్త్ రికార్డులు, వ్యాధుల ముందస్తు గుర్తింపు, సరైన చికిత్స, ఆ తర్వాత ఫాలో-అప్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో ఈ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అమలు చేస్తే వైద్య సేవల్లో పెను మార్పులు తీసుకురావచ్చని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజల



ఆరోగ్య సమాచారం యొక్క గోప్యతకు, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు అధికారులను గట్టిగా ఆదేశించారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యానికి సంబంధించిన అప్‌డేట్‌లను నేరుగా వారి మొబైల్ ఫోన్‌లకే పంపేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సూచించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి, నివారణ చర్యలు చేపట్టడం, సరైన సమయంలో చికిత్స అందించడం ద్వారా కుటుంబాలపై పడే వైద్య, విద్యా ఖర్చుల భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధనలో 'సంజీవని' ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది.



## పోలవరం వద్ద గోదావరికి పోటెత్తుతున్న వరద.. 48 గేట్లు ఎత్తివేత

**2,3 రోజులుగా ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు**

**పోలవరం ప్రాజెక్ట్ కాఫర్ డ్యామ్ వద్ద 30.30 మీటర్లకు చేరుకున్న గోదావరి నీటిమట్టం**

**4.10 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్న అధికారులు**

గత రెండు, మూడు రోజులుగా తెలంగాణతో పాటు ఎగువ ప్రాంతాలలో పడుతున్న భారీ వర్షాల వల్ల గోదావరి నదిలోకి వరద నీరు పోటెత్తుతుంది. ఈ క్రమంలో పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి ప్రవాహం తీవ్రతరమైంది. ప్రాజెక్టు పరిధిలోని ఎగువ కాఫర్ డ్యామ్ వద్ద గోదావరి నీటిమట్టం 30.30 మీటర్లకు చేరుకోగా, స్పిల్ వే వద్ద నీటిమట్టం 30.20 మీటర్లుగా నమోదైంది. వరద నీటిని క్రమబద్ధీకరించేందుకు అధికారులు స్పిల్ వేకు చెందిన 48 గేట్లను ఎత్తివేసి, దిగువకు 4.10 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గోదావరి వరద ప్రభావంతో దేవీపట్నం మండలంలోని ప్రసిద్ధ గండిపోశమ్మ ఆలయాన్ని వరద నీరు చుట్టుముట్టింది. ఆలయ ప్రాంగణంలోని క్యూ లైన్లు, చుట్టుపక్కల ఉన్న దుకాణాలు పూర్తిగా నీట మునిగిపోయాయి. పి.గొందూరు నుంచి నాగులపల్లి గ్రామాల మధ్య రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో అమ్మవారి ఆలయానికి వెళ్లే దారిలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. నదిలో నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నందున, పర్యాటకుల భద్రత దృష్ట్యా పాపికొండల విహారయాత్రకు వెళ్లే బోట్ల రాకపోకలను నిలిపివేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.




## పేపర్ లీక్ ఆరోపణలు.. మహారాష్ట్ర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రిక్రూట్‌మెంట్ రద్దు

మహారాష్ట్రలో ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం కలకలం సృష్టించడంతో మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపీఎస్‌సీ) కీలక నిర్ణయం తీసుకుంది. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గ్రూప్-బి పోస్టుల భర్తీకి సంబంధించి చేపట్టిన నియామక ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన ఈ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై చేపట్టిన ప్రాథమిక విచారణ అనంతరం ఈ మేరకు చర్యలు తీసుకుంది. ఈ పరీక్ష ప్రశ్నపత్రాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఏజెంట్ల ద్వారా ఒక్కో అభ్యర్థికి రూ. 40 లక్షల చొప్పున విక్రయించారని ప్రతిపక్ష ఎన్సీపీ (ఎస్పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారం కమిషన్ దృష్టికి వచ్చినప్పటికీ, కేవలం ఒక్క అభ్యర్థికి మాత్రమే ప్రశ్నాపత్రం చేరిందని పేర్కొనడం సరికాదని ఆయన విమర్శించారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ఎంపీఎస్‌సీ ఛైర్మన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు, ఈ అంశంపై తాను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిసి చర్చించానని బీజేపీ ఎమ్మెల్యే అభిమన్యు పవార్ వెల్లడించారు. పేపర్ లీకేజీని ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణించారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. పరీక్షకు ముందే ఒక అభ్యర్థికి ప్రశ్నపత్రం అందినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలడంతో, ఈ ఘటన తీవ్రతను పరిగణనలోకి తీసుకుని నియామక ప్రక్రియనే రద్దు చేస్తున్నట్లు ఎంపీఎస్‌సీ స్పష్టం చేసింది. కాగా, ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత విజయ్ వడెట్టివార్ స్వాగతించారు. ఇది పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా పోరాడుతున్న అభ్యర్థులకు లభించిన విజయమని ఆయన అభివర్ణించారు.

## కోదాడ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

బస్సులోకి చొచ్చుకుపోవడంతో డ్రైవర్ సీటు వెనుక భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఆ ప్రాంతంలో కూర్చున్న ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుల్లో యాసారపు చిన్ని(32), బొల్లిపోగు మేరీ జ్యోత్స్న(29), సూరవరపు షకీనా(24), చెన్నకేశవుల నాగేంద్రబాబు(31), పడికిటి లక్ష్మీతేజ(30), కొండూరు భావన వర్ష(23) ఉన్నారు. మృతులంతా ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందినవారిగా అధికారులు గుర్తించారు.

### ప్రమాదానికి ముందే హెచ్చరిక

ఇనుప పిల్లర్ల లోడ్‌తో వెళ్తున్న ట్రాలీ లారీ తెల్లవారుజామున 4 గంటల సమయంలో కోదాడ సమీపంలో అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. సగం టైర్లు రోడ్డుపైనే ఉన్నప్పటికీ లారీ డ్రైవర్ ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ప్రమాదానికి కొద్దిసేపటి ముందు మరో ప్రైవేట్ బస్సు కూడా లారీని ఢీకొట్టే ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆ బస్సు డ్రైవర్ లారీ డ్రైవర్‌ను హెచ్చరించి, వెంటనే ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని చెప్పినట్లు సమాచారం. అయినా కొద్దిసేపటికే మరో బస్సు ఢీకొనడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.

### ఘటనాస్థలికి అధికారులు

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. బస్సులో ఇరుక్కుపోయిన మృతదేహాలను అతికష్టం మీద బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఘటనాస్థలిని పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. కోదాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బస్సు, లారీ డ్రైవర్లు ప్రమాదం అనంతరం పరారైనట్లు పోలీసులు తెలిపారు.

## కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమంగా సాగితే.. రేవంత్ పాలన భూముల వ్యాపారంగా సాగుతోంది: హరీశ్

నాడు కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమ కేంద్రంగా సాగితే, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన భూముల వ్యాపారం కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఈరోజు ఏర్పాటు చేసిన 22ఏ బాధితుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను విక్రయిస్తూ భావి తరాలకు కనీసం స్థలం కూడా లేకుండా చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. సామాన్య ప్రజల ఆస్తులనేమో 22ఏ నిషేధిత జాబితాలోకి నెడుతూ, ప్రభుత్వ భూములను మాత్రం ముఖ్యమంత్రి సోదరుల చేతుల్లోకి వెళ్లేలా చేస్తున్నారని విమర్శించారు. లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములను పేదల వద్ద నుంచి లాక్కొని, కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఎప్పుడు 'హైడ్రా' వచ్చి ఇళ్లను కూలుస్తుందో, ఎప్పుడు 22ఏ పేరుతో తమ భూములను గుంజుకుంటారోనని ప్రజలు భయాందోళనలతో బతుకుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి ఎకరాలను, ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22ఏ జాబితాలో చేర్చిందని ఆరోపించారు. ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుతూ... జాబితా నుంచి భూములను తొలగించడానికి 30 శాతం వరకు కమీషన్లు వసూలు చేస్తున్నారని విమర్శించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ 22ఏ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీస్తామని స్పష్టం చేశారు. బాధితులు ఎవరూ బ్రోకర్లకు ఒక్క రూపాయి కూడా ఇవ్వొద్దని, ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పూర్తిగా తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

## డిప్యూటీ సీఎం, ఉత్తమ్‌తో కొండా మురళి భేటీ.. కుమార్తె వివాదంపైనే చర్చ?

తెలంగాణ మంత్రి కొండా సురేఖ భర్త, కాంగ్రెస్ నేత కొండా మురళి బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వారి కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెను దుమారం రేపిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. మంత్రి సురేఖపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ క్రమశిక్షణ సంఘం నివేదిక సమర్పించినట్లు ప్రచారం జరుగుతున్న తరుణంలో ఈ కలయిక చర్చనీయాంశంగా మారింది. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడుతూ.. ఈ భేటీలో ఎలాంటి రాజకీయ అంశాలు చర్చకు రాలేదని, ఒక బిల్లు క్లియరెన్స్ విషయంలో మాత్రమే డిప్యూటీ సీఎంను కలిశానని స్పష్టం చేశారు. క్రమశిక్షణ సంఘం తుది నిర్ణయం వెలువడే వరకు తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయబోనని ఆయన తెలిపారు. తన కుమార్తెకు తన అభిప్రాయాలను వ్యక్తం చేసే స్వేచ్ఛ ఉందని, ఆమె చేసిన వ్యాఖ్యలతో తమకు ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. తాము కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు వస్తున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని పునరుద్ఘాటించారు. "నా కుమార్తె ప్లాన్-ఏ ప్రకారం ఆ వ్యాఖ్యలు చేసింది, ఆమె ప్లాన్-బి ఏంటో నాకు తెలియదు" అని ఆయన చమత్కరించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి విమర్శకుడిగా పేరున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా పాల్గొనడం గమనార్హం. రాబోయే ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థించారు. దీనిపై తీవ్రంగా స్పందించిన కొండా సుస్మిత, అధిష్ఠానం ఎవరిని బరిలోకి దింపినా తాను మాత్రం పరకాల నుంచే పోటీ చేస్తానని ప్రకటించారు. అదే సమయంలో ముఖ్యమంత్రి కుటుంబంపై ఆమె అవినీతి ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ క్రమశిక్షణ సంఘం మంత్రి సురేఖ నుంచి వివరణ కోరగా.. కుమార్తె వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయవద్దని ఆమె విన్నవించారు. ఈ పరిణామాల క్రమంలో సురేఖపై వేటు పడే అవకాశం ఉందనే ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు తెలంగాణ యువకుల దుర్మరణం

**ఫ్లోరిడా రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం**

**మృతుల్లో నిజామాబాద్ జిల్లాకు చెందిన రాహుల్ అనే యువకుడు మృతి**

**ఇంకా వెల్లడి కాని పూర్తి వివరాలు**

అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఫ్లోరిడా రాష్ట్రంలో చోటుచేసుకున్న ఈ ప్రమాదంలో మరణించిన వారిలో నిజామాబాద్ జిల్లా నవీపేట్‌కు చెందిన రాహుల్ అనే యువకుడు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఉన్నత భవిష్యత్తు లక్ష్యంతో రాహుల్ కేవలం మూడు నెలల క్రితమే అమెరికాకు వెళ్లాడు. అక్కడ ప్రయాణిస్తున్న సమయంలో అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో అతడు ప్రాణాలు కోల్పోవడంతో స్వగ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. అమెరికా వెళ్లి కొద్దిరోజులకే రాహుల్ మృతి చెందాడనే వార్త వినడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ప్రమాదం ఏ వాహనంలో ప్రయాణిస్తున్నప్పుడు జరిగింది, అసలు ప్రమాదానికి గల కారణాలేమిటనే కోణంలో స్థానిక అమెరికన్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. రాహుల్‌తో పాటు ప్రమాదంలో మరణించిన మిగిలిన ఇద్దరు యువకుల వివరాలు, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం వెలువడాల్సి ఉంది. కాగా, రాహుల్ భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకురావడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మీసేవ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామికి పాలాభిషేకం



కుత్బుల్లాపూర్ ఆగష్టు 26(వాయిస్ టుడే ): కనీస వేతన చట్టాన్ని మీ సేవా కార్మికులకు వర్తింప జేసిన కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలాభిషేకం కాంగ్రెస్ తోనే కార్మిక రాజ్యం ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ షాపూర్ నగర్ రైతు బజార్ లో ఉన్న మీసేవ కార్మికులు కనీస వేతన చట్టాన్ని అమలు చేయించాలని ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ వద్దకు వెళ్లారు తెలంగాణ రాష్ట్రంలో గత 20 సంవత్సరాల నుండి మీసేవ కార్మికులు కనీస సవేతనాని నోచుకోకుండా జీతముతో కొనసాగిస్తున్నారని గత ప్రభుత్వం టిఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శీను తెలంగాణ కార్మిక శాఖ మంత్రి వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించి ,,రాష్ట్ర మీ సేవ కమిషనర్ లేబర్ కమిషనర్ పిలిపించి మీసేవ యూనియన్ అధ్యక్షులు గుంజ శీను మరియు మీసేవ కమిటీ తో ఓ సమావేశం ఏర్పాటు చేసి కనీస వేతన చట్టాన్ని అమలు చేయమని ఆదేశాలు ఇచ్చారు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మీసేవ కేంద్రంలో పనిచేస్తున్న దాదాపు 1100 మందికి పైగా కార్మికులకు 6000 నుండి 7000 వరకు జీతం పెరిగిందని అన్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మీ సేవ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శీను మాట్లాడుతూ కార్మికులకు రక్షణ కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కార్మిక రాజ్యం కాంగ్రెస్తోనే ఏర్పడుతుందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతూ బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కోసం కార్మికులు పనిచేయాలని కోరారు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడ ఐలయ్య గౌడ్ రాష్ట్ర మీసేవ యూనియన్ ముఖ్య సలహాదారులు ఎండి చాంద్ పాషా హెచ్ఎంటి కృష్ణ మాజీ కౌన్సిలర్ ఐ ఎన్ టి యు సి జాతీయ ఉపాధ్యక్షులు పుట్ట నరేందర్,సురేందర్ రెడ్డి, నడిమింటి నాగరాజు, జ్యోతి,లత, అచ్చమ్మ మీసేవ కార్మికుల కమిటీ శ్రీమతి జేనీమ శ్రీనివాస్ పాలాభిషేకం అభినందనలు తెలియజేశారు.



## గండి మైసమ్మలో ఘనంగా సచిన్ టైర్స్ నూతన షోరూం ప్రారంభం

కుత్బుల్లాపూర్ ఆగష్టు 26(వాయిస్ టుడే ): గండి మైసమ్మ చౌరస్తాలోని పిస్తా హౌస్ పక్కన సచిన్ టైర్స్ నూతన షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ హాజరై షోరూంను ప్రారంభించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, సచిన్ టైర్స్ నూతన షోరూం విజయవంతంగా కొనసాగాలని, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాము గౌడ్, రాఘవేందర్ గౌడ్, ప్రేమ్ పటేల్, ఉదయ్ గౌడ్, సాయికుమార్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.



## శాంతి, సహనం, పరస్పర గౌరవం, పేదల పట్ల దయ, మానవ సేవ భావాలను చాటేదే మిలాద్ ఉన్ నబీ పండుగ

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఆగష్టు 26(వాయిస్ టుడే ): 126 – జగద్గిరిగుట్ట డివిజన్ మగదుమ్ నగర్ లో మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించగా ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రవక్త మహమ్మద్ (స) బోధించిన శాంతి, సహనం, పరస్పర గౌరవం, పేదల పట్ల దయ, మానవ సేవ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మిలాద్–ఉన్–నబీ పర్వదినం సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్‌లోని ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు."ప్రేమ, శాంతి, కరుణ –– ప్రవక్త మహమ్మద్ (స) చూపిన మానవతా మార్గం" అనే సందేశంతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వరా దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎండి. ఆజం, సీనియర్ నాయకులు సయ్యద్ సాజిద్, పాషా, ఖయ్యుమ్, మహమ్మద్ మెహెమూద్, మహమ్మద్ అన్వర్, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ సోహెల్, ఎస్.కె. జావీద్, మహమ్మద్ ఖదీర్, మహమ్మద్ అక్బర్, సయ్యద్ జలీల్, సురేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రుల కోరిక తీర్చిన ఎమ్మెల్యే భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- గంగపుత్రుల ఆరాధ్య దైవం మారమ్మ దేవాలయం పరిధిలో భక్తులకు సౌకర్యవంతంగా ఉండాలని దేవాలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం చేసి, భక్తులకు సౌకర్యవంతంగా దేవాలయం హెచ్ఎండిఏ నిధులు మంజూరు చేయడం జరిగింది. ఆ యొక్క అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేయుటకు భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్,వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్, 12వ వార్డు కౌన్సిలర్ తోటకూర విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్ విచ్చేసి దేవాలయ పరిధిలో సీసీ నిర్మాణం పూజా కార్యక్రమం చేసి పనుల ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని రోజుల నుంచి కలగా ఉన్న దేవాలయాలు సిసి నిర్మాణం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నేడు పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు కుంభంఅనిల్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాండు యాదవ్,వాణి గణేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, గంగపుత్రసంఘం అధ్యక్షులు యాంకర్ల వెంకటేష్, బోనబోయినసింహ వెంకర్లలక్ష్మయ్య బోనబోయిన సత్యనారాయణ హుస్నాబాలరాజ్ కాంగ్రెస్ నాయకులు బెండ లాల్ రాజ్ చల్లగురుగుల రఘుబాబు వేణు రెడ్డి పాల్గొన్నారు.



## తెల్లాపూర్ జిహెచ్ఎంసి పరిధిలోని ఈదురునాగుపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 134. 135 లో గ్రామస్తుల భూములు

పటాన్ చెరు (వాయిస్ టుడే) : సుమారు 100 మందికి పైగా 700 ఎకరాల వరకు కొంతమంది ప్రైవేటుదారులు కబ్జాకు పాల్పడుతున్నట్టు వెల్లడించిన గ్రామస్తులు. ఇది గత కొన్ని సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరిగిన న్యాయం జరగట్లేదని వాపోయిన గ్రామస్తులు. కోర్టులో స్టే ఆర్డర్ వుంది అని అధికారులు రైతుల మైనటువంటి మమ్మల్ని భూముల్లోకి పోనివ్వడం లేదని, అదే ప్రైవేటు కంపెనీ యాజమాన్యాలు జెసిబిలు తెచ్చి రోడ్లు వేసిన వారికి స్టే ఆర్డర్ వర్తించదు అన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన గ్రామస్తులు. ఎమ్మార్వోలు మారుతున్నారు కలెక్టర్లు మారుతున్నారు ప్రభుత్వాలే మారుతున్నాయి కానీ మా సమస్యకు పరిష్కారం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు. కలెక్టర్ చొరవ తీసుకొని మాకు దక్కాల్సిన భూములు మాకే ఇప్పించాలని దౌర్జన్యంగా మా భూముల్లోకొచ్చి కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులను చట్టపరంగా శిక్షించాలని కోరుతున్న గ్రామస్తులు

## శ్రీ మహాంకాళి, శ్రీ పోచమ్మ దేవతల ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- నాగోల్ డివిజన్––29, ఎల్.బి.నగర్ పరిధిలో నిర్వహించిన శ్రీశ్రీ మహాంకాళి, శ్రీశ్రీ పోచమ్మ దేవతల నూతన దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు హాజరయ్యారు.శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధీశ్వరులు పరమహంస పరివ్రాజకులు అనంత శ్రీ విభూషిత జగద్గురు శ్రీ శ్రీ శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామివారి ఆశీస్సులతో, వారి పర్యవేక్షణలో ప్రతిష్ఠా మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నాగోల్ గ్రామంతో పాటు తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ యెగ్గ మల్లేశం కూడా హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ మహోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## చర్చి గాగిల్లాపూర్‌లో రూ.40.50 లక్షలతో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కుత్బుల్లాపూర్ ఆగష్టు 26(వాయిస్ టుడే ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ డివిజన్ పరిధిలోని చర్చిగాగిల్లాపూర్ (214)లో రూ.40.50 లక్షల నిధులతో చేపట్టనున్న స్మశాన వాటిక అభివృద్ధి పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు. రూ.40.50 లక్షలతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనుల ద్వారా స్మశాన వాటికలో అవసరమైన మౌలిక వసతులు మెరుగుపడనున్నాయని తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కల మల్లేష్ యాదవ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొట్ల విజయ్ కుమార్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెవిటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, కావలి శశి కుమార్, ఆకుల ప్రేమ్, శ్రీకర్ రెడ్డి, మైనార్టీ నాయకులు నయీమ్, మహేందర్ యాదవ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## సూరారం మెయిన్ రోడ్డుపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ.. సమస్యను పరిష్కరించాలని కోల రవీందర్ ముదిరాజ్ డిమాండ్

కుత్బుల్లాపూర్ ఆగష్టు 26(వాయిస్ టుడే ): (సిఎంసి), సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, అధికారులారా ఈ యొక్క సమస్యను పరిష్కరించండి, సామాజిక పర్యావరణ ప్రేమికులు కోల రవీందర్ ముదిరాజ్ ఆవేదన, సూరారం మెయిన్ రోడ్ లో బస్ స్టాప్ వద్ద డ్రైనేజీ నీరు పొంగడం వేలాది వాహనాలు తిరిగే ఈ రోడ్డు వాహనదారులకు, నరకయాతన,ట్రాఫిక్ పోలీసులకు తీరని బాధ ఈ రోడ్డు వెంట ఆరు నెలల నుండి వేసే పైపులైన్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రక్కన ఉన్న పాత డ్రైనేజీ లైన్ డ్యామేజ్ అవ్వడంతో ఈ సమస్య ఉత్పన్నమైంది,, (గత ఏడాది కూడా రోడ్డు ఇటుపక్క నర్సాపూర్ టు బాలానగర్ వెళ్లే పక్క రోడ్ లో ( వర్షపు నీటి) కాలువ నిర్మాణంలో నెలల తరబడి నిర్లక్ష్యంతో ప్రజలు తిరగబడడంతో, పై అధికారుల ఒత్తిడితో పని పూర్తి చేసినాడు,)దీనితో ప్రతిరోజు,ఉదయం, సాయంత్రం,కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతుంది ట్రాఫిక్ పోలీసులకు తలకు మించిన భారమవుతుంది, వాహనాల మెయింటినెన్స్ దారిన పోయే వారి పైన బురద, పడి బట్టలు కరాబవడం, ఇదే కాకుండా బస్ స్టాప్ ఎదురుగా ఆర్కే, ట్రాన్స్పోర్ట్, ముందర డ్రైనేజీ పైన కప్పు లేకపోవడం ప్రమాదకరంగా మారింది దానిపైన సిమెంట్ కప్పు మూతలు వేస్తున్నారు, ఇవి కాకుండా ఇనుపరాళ్లతో ఉన్న స్టీల్ మూత వేయాలి ఈ రోడ్డుపై వందల టన్నుల బరువైన భారీ, అతి భారీ వాహనాలు, తిరుగుతాయి, కావున అధికారులు ఆలోచించి ఈ సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరిస్తారని ఆశిస్తున్నాం.



## మత్తు పదార్థాల జోలికి వెళ్తే.. బంగారు భవిష్యత్తు చిత్తు

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఆగష్టు 26(వాయిస్ టుడే ): మత్తు పదార్థాల వినియోగంలో 25 ఏళ్లలోపు దేశ యువతనే అధికంగా ఉండడం ఆందోళన కలిగించే అంశం. మత్తు పదార్థాల వినియోగంపై యువతకు అవగాహన కలిగించేందుకు కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న " నశా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం ప్రచార పోస్టర్ ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, యువకులు మత్తు పదార్థాల వినియోగముకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.... దేశ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలను వినియోగించడం ద్వారా మానసిక, శారీరక సమస్యలు ఉత్పన్నమై చేజేతులా వారి బంగారు భవిష్యత్తును వారే నాశనం చేసుకున్న వాళ్లు అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్ యోగిని బీకె. జ్యోతి బహన్ జి, ఎస్ఆర్ నగర్ ఇంచార్జ్ బీకే. మంజుల, బీకే.నాందేవ్, బీకే.నరేందర్, పలువురు బిఆర్ఎస్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 22Aజీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి



## మదర్ థెరీసా జయంతి సందర్భంగా మానవత్వంతో సేవా కార్యక్రమం

### – 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):– మదర్ థెరీసా జయంతి సందర్భంగా ఆమె చూపిన ప్రేమ, కరుణ, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని మానసిక వికలాంగుల ఆశ్రమంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్ ఆశ్రమంలోని మానసిక వికలాంగులకు వారికి నిరంతరం సేవలందిస్తున్న సిబ్బందికి బ్రెడ్, అరటిపండ్లను అందజేసి, వారితో కొంత సమయం ఆత్మీయంగా గడిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ ప్రేమ, ఆప్యాయత మరియు మానవత్వంతో అండగా నిలవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. "సేవ చేయడానికి పెద్ద అవకాశం అవసరం లేదు... ఒక చిన్న సహాయం కూడా ఒకరి ముఖంలో చిరునవ్వును తీసుకురాగలదు." అనే భావనతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. మదర్ థెరీసా సేవా స్ఫూర్తి మనకు ఎల్లప్పుడూ ఆదర్శం. ఆమె చూపిన మార్గంలో మానవత్వాన్ని చాటుతూ, సమాజంలోని అవసరంలో ఉన్నవారికి మన వంతు సహాయాన్ని అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మజర్, 31వ వార్డు సభ్యులు భానోత్ సంతోష్, అఖీబ్, భానోత్ జ్యోతి, భానోత్ అనుషా, భానోత్ సంజీవ్, భానోత్ భార్గో తదితరులు పాల్గొన్నారు. మదర్ థెరీసా జయంతి సందర్భంగా --- సేవే స్ఫూర్తి, మానవత్వమే మన బలం అని ఆమె పేర్కొన్నారు.



## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు

### సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి

### పటాన్చెరులో ఘనంగా జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబి వేడుకలు..

పటాన్ చెరు (వాయిస్ టుడే) : భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు నియోజకవర్గమని సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబి పురస్కరించుకొని.. బుధవారం పటాన్చెరు పట్టణంలో ముస్లిం యువత ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ పురస్కరించుకొని పట్టణంలోని మహాత్మా గాంధీ పార్క్ వద్ద బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డిల ఆధ్వర్యంలో శీతల పానీయాలు, త్రాగు నీటి పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని.. ప్రతి ఒక్కరూ పరమత సహనం రూపొందించుకోవాలని కోరారు. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గం వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సొంత నిధులతో ప్రార్థన ఆలయాలు నిర్మిస్తూ ప్రతి ఒక్కరిలో పరమత సహనాన్ని పెంపొందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేష్, షకీల్, సోహైల్, దస్తగిరి, సలీం, జిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫోన్ సైబర్ సెక్యూరిటీపై పరిశోధనకు పీహెచ్.డీ.



పటాన్ చెరు (వాయిస్ టుడే) : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ లోని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి కోక విజయ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'స్మార్ట్ ఫోన్లలో ఇన్ స్టాలేషన్ అనంతర సైబర్ దాడులను గుర్తించి, వాటి ప్రభావాన్ని తగ్గించే అనుకూల వ్యవస్థ'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. కిరీట్ ముప్పవరం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, అప్లికేషన్ ఇన్ స్టాలేషన్ తరువాత తలెత్తే కొత్త ముప్పుల నుంచి ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ భద్రతను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తుందని తెలియజేశారు. ఈ పరిశోధన, నకిలీ అప్లికేషన్లు, మ్యాన్-ఇన్-ది-డిస్క్ దాడులు, రీప్యాకేజింగ్, ప్రివిలేజ్ ఎస్కలేషన్, యూఐ స్పూఫింగ్ వంటి ముప్పులను నిజ సమయంలో గుర్తించడానికి, ప్రవర్తనా పర్యవేక్షణ, మెషిల్ లెర్నింగ్, రిస్క్-ఆధారిత ప్రతిస్పందన యంత్రాంగాలను మిళితం చేసే ఒక అనుకూల భద్రతా ఫ్రేమ్ వర్కును అభివృద్ధి చేసిందన్నారు. ప్రతిపాదిత పద్ధతులు నకిలీ-యాప్ గుర్తింపులో 95.83 శాతం ఖచ్చితత్వాన్ని, వీఓణ దాడి గుర్తింపులో 97.33 శాతం ఖచ్చితత్వాన్ని సాధించగా, డైనమిక్ సెక్యూరిటీ అసెస్ మెంట్ ఫ్రేమ్ వర్క్ 94.7 శాతం గుర్తింపు ఖచ్చితత్వాన్ని నమోదు చేసి, ఇన్ స్టాలేషన్ తరువాత జరిగే విజయవంతమైన దాడులను గణనీయంగా తగ్గించినట్టు వివరించారు. ఈ పరిశోధనను బెంచ్ మార్క్ డేటాసెట్లను ఉపయోగించి ధృవీకరించారని, ఇది కనిష్ట వనరుల వినియోగంతో మెరుగైన దాడి నివారణను ప్రదర్శించి, వనరుల కొరత ఉన్న స్మార్ట్ ఫోన్లలో ఆచరణాత్మక వినియోగానికి దాని సామర్థ్యాన్ని ప్రస్ఫుటీకరిస్తోందన్నారు. డాక్టర్ విజయ్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి డిమాండ్.

### ఈ నెల 29న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నాకు పిలుపు

### మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో నిరసన జ్వాల

### 600 ఎకరాలకు పైగా భూములు, 200 సర్వే నంబర్లను ప్రొహిబిటెడ్ జాబితాలో పెట్టడంపై విమర్శలు



అమీన్‌పూర్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 22ఏ నిషేధిత భూముల నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తీవ్రంగా డిమాండ్ చేశారు. అమీన్‌పూర్ పరిధిలోని 75 శాతం కాలనీవాసులపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 29న తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని ప్రజలకు, బాధితులకు ఆయన పిలుపునిచ్చారు. మాజీ మంత్రి హరీష్ రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిల ముఖ్య నాయకత్వంలో ఈ పోరాటం జరుగుతుందని పాండు రంగారెడ్డి తెలిపారు. అమీన్‌పూర్‌లో మొదట్లో హెచ్ఎమ్‌డీఏ అనుమతులు పొందిన లేఅవుట్లను కూడా నిషేధిత జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికే హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుండగా, ఇప్పుడు 22ఏ పేరుతో సామాన్య, పేద ప్రజల ఉసురు తీయడం సరికాదన్నారు. అమీన్‌పూర్ పరిధిలో సుమారు 200 పైచిలుకు సర్వే నంబర్లలో ఉన్న 600 ఎకరాలకు పైగా భూమిని నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. నారాయణరావు లేఅవుట్‌లోని 40 నుండి 50 సర్వే నంబర్లకు సంబంధించి ఉమ్మడి సమైక్య రాష్ట్రంలో ఉన్న కేసులను ఇప్పుడు సాకుగా చూపడం తగదన్నారు. సర్వే నంబర్ 157లోని చక్రపురి కాలనీలో ఇద్దరు రైతుల మధ్య కేవలం 2 ఎకరాల వివాదం ఉంటే, మొత్తం 12 ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టడం ప్రభుత్వ అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డారు. గతంలో స్వాతంత్ర్య సమరయోధులకు కేటాయించిన భూములను కూడా ప్రొహిబిటెడ్ జాబితాలో పెట్టి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే బాధిత కాలనీవాసులు తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్ రావును కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారని, బీఆర్ఎస్ పార్టీ వారికి పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. స్థానిక తహసీల్దార్ పరిశీలిస్తామని చెబుతున్నప్పటికీ, ప్రభుత్వం దిగి రాకపోతే కలెక్టరేట్‌ను ముట్టడించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో ఈ 22ఏ జీవోను ఎత్తివేసేంత వరకు బీఆర్ఎస్ పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. బాధిత ప్లాట్ల యజమానులకు అండగా నిలిచేందుకు, ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 29న స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో బీరంగూడ, కిష్టారెడ్డిపేట్, ఐలాపూర్ తండా, పటేల్‌గూడ, అమీన్‌పూర్ పరిసర కాలనీల ప్రజలకు అందుబాటులో ఉండేలా 'నవ్య సర్కిల్' (గ్రీన్ ఫీల్డ్) వద్ద భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాండురంగారెడ్డి ప్రకటించారు. ఈ ధర్నాకు మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అమీన్‌పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీల వాసులు, సిటిజన్లు, బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అమీన్ పూర్ మాజీ కౌన్సిలర్ల బాశెట్టి క్రిష్ణ, పటోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి, బిజిలి రాజు, గోపాల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యూనుస్, అమీన్ పూర్ మాజీ సర్పంచ్ మంజుల చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్ రావు, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, యువ నాయకులు రుశ్వంత్ రెడ్డి, శ్రీను, వివిధ కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.



## పటాన్‌చెరులో ఘనంగా జష్నే ఈద్ మిలాద్-ఉన్-నబీ ర్యాలీ

### పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్

పటాన్ చెరు (వాయిస్ టుడే) : జష్నే ఈద్ మిలాద్-ఉన్-నబీ సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలో మిలాద్-ఉన్-నబీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. వెంకటేశ్వర థియేటర్ వద్ద వీణ= ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్న వారికి శీతల పానీయాలు, తాగునీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, పటాన్‌చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. అన్ని మతాలు, వర్గాల ప్రజలు పరస్పర గౌరవం, సహనం, సోదరభావంతో కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు. శాంతి, ఐక్యత, మానవత్వం, సమానత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. జష్నే ఈద్ మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులు, యువతకు మాద్రి పృథ్వీరాజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంజనేయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా మహేంద్ర

### విజేత ప్యానల్‌కు అభినందనలు తెలిపిన టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్



కూకట్‌పల్లి: ఆగష్టు 26(వాయిస్ టుడే) : కైత్లాపూర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన మహేంద్ర ప్యానల్ సభ్యులు, సంఘం అధ్యక్షుడు మహేంద్ర ఆధ్వర్యంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం ప్యానల్ సభ్యులు రమేష్‌ను శాలువాతో సత్కరించి, ఎన్నికల్లో తమ ప్యానల్ విజయానికి అన్ని విధాలుగా అండగా నిలిచి మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ఆంజనేయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహేంద్రతో పాటు ప్యానల్ సభ్యులందరినీ అభినందించారు. కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. మహేంద్ర ప్యానల్ విజయానికి అన్ని విధాలుగా అండదండలు అందించి సహకరించిన కూకట్‌పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, జిట్టా సునీల్ కుమార్ యాదవ్‌లకు సంక్షేమ సంఘం నూతన సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆంజనేయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి పేరుతో మోసం.. దర్శకుడు పవన్ సాధినేని అరెస్ట్



టాలీవుడ్‌లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. యువ దర్శకుడు పవన్ సాధినేని కటకటాల పాలయ్యారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను మోసం చేశారంటూ ఓ సినీ నటి ఇచ్చిన ఫిర్యాదుతో గోల్కొండ పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేశారు. పవన్ సాధినేని తనను ప్రేమ పేరుతో నమ్మించాడని బాధిత నటి ఆరోపించారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి చాలాకాలం పాటు తనతో సహజీవనం (లివ్-ఇన్ రిలేషన్‌షిప్) చేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. పెళ్లి ప్రస్తావన తెచ్చేసరికి మాట దాటేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలి ఆరోపణల మేరకు గోల్కొండ పోలీసులు కేసు నమోదు చేసి పవన్ సాధినేనిని అదుపులోకి తీసుకున్నారు.

'ప్రేమ ఇష్క్ కాదల్'తో పవన్ సాధినేని దర్శకుడిగా టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'సావిత్రి', 'సేనాపతి' లాంటి చిత్రాలతో పాటు.. పలు హిట్ వెబ్ సిరీస్‌లతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ హీరోగా 'ఆకాశంలో ఒక తార' సినిమాను రూపొందిస్తున్నారు.



## అభిలాష వొకేషనల్ సెంటర్‌లో డైనింగ్ ఏరియా షెడ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

పటాన్ చెరు (వాయిస్ టుడే) : బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని అభిలాష వొకేషనల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన నూతన డైనింగ్ ఏరియా షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై. శ్రీనివాస రావు, లేడీస్ వెల్ఫేర్ సెంటర్ అధ్యక్షురాలు వై. శ్రీదేవి, అభిలాష వొకేషనల్ సెంటర్ సిబ్బంది, లేడీస్ వెల్ఫేర్ సెంటర్ సభ్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు. అభిలాష వొకేషనల్ సెంటర్‌లోని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు డైనింగ్ ఏరియా షెడ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని సింధు ఆదర్శ్ రెడ్డి గారు పేర్కొన్నారు. పిల్లల సంక్షేమం కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆమె అభినందనలు తెలిపారు.




# 22ఏ భూముల సమస్యపై పోరాటం ఉధృతం చేస్తాం

## ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం

## మాధవరం కృష్ణారావు, హరీశ్‌రావు, జయప్రకాశ్ నారాయణ

కూకట్‌పల్లి: ఆగష్టు 26(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ డివిజన్‌లోని ఎన్ఆర్ఎస్ఏ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో 22ఏ భూముల సమస్యపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ పాల్గొని బాధితులతో చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పట్టా భూముల్లో నివసిస్తున్న ప్రజల ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజా ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. అన్ని చట్టబద్ధమైన ఆధారాలు ఉన్న భూములను 22ఏ జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండాలి తప్ప ప్రజలకు గుదిబండగా మారకూడదన్నారు. అన్ని ఆధారాలు ఉన్న భూములను 22ఏ జాబితాలో ఎలా చేర్చుతారని ప్రశ్నించారు. ఈ నిర్ణయం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. అధికారులు కూడా సమస్యను చూసీచూడనట్లు వ్యవహరించడం దురదృష్టకరమని, ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకునే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని అన్నారు. 22ఏ భూముల సమస్యపై ప్రజలకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. అవసరమైతే ప్రజల కోసం ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమని స్పష్టం చేశారు.

మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు తాగునీరు, విద్యుత్, రహదారులు, పార్కులు, మౌలిక వసతులు, ప్రజా రవాణా వంటి అనేక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేశామని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా భూముల అంశంపైనే దృష్టి సారిస్తోందని విమర్శించారు. 22ఏ భూముల విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే 22ఏ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబీహా గౌసుద్దీన్, పగడాల శిరీషా బాబురావు, ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావుతో పాటు శేరిలింగంపల్లి నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం జిల్లా ఆగస్ట్ 26 (వాయిస్ టుడే) : ఖమ్మం నగర ప్రజలకు ఆధార్ సేవలను మరింత వేగవంతంగా, సులభతరంగా అందించేందుకు నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని (దీూా ఇంటర్నేషనల్) రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కో–ఆపరేటివ్, చేనేత మరియు టెక్స్టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘనంగా ప్రారంభించారు. ఖమ్మం కవిరాజ్ నగర్‌లోని మమత హాస్పిటల్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, అధికారులు పునుకొల్లు నీరజ -- ఖమ్మం నగర మేయర్,దివాకర టి.ఎస్, ఐఏఎస్ -- ఖమ్మం జిల్లా కలెక్టర్,కె.ఎం. భారతి -- డైరెక్టర్, యూఐడీఏఐ రీజనల్ ఆఫీస్ (హైదరాబాద్),సారిపుడి రమాదేవి -- 11వ వార్డు కార్పొరేటర్, ఖమ్మం,సురేష్ కుమార్ -- ఆపరేషనల్ మేనేజర్ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలు కొత్త ఆధార్ నమోదు, వివరాల మార్పులు, బయోమెట్రిక్ అప్‌డేట్స్ వంటి అన్ని రకాల సేవల కోసం ఇకపై సులభంగా ఎలాంటి నిరీక్షణ లేకుండా ఈ కేంద్రాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన సేవలు అందించాలని ఆపరేషనల్ మేనేజర్ సురేష్ కుమార్ సిబ్బందికి సూచించారు. కేంద్రం చిరునామా: పిజ్జా బర్గర్ పైన ఇంటి నెం: 15/8/1011/ూ/1, షాప్ నెం. 1, మొదటి అంతస్తు, మమత హాస్పిటల్ రోడ్, కవిరాజ్ నగర్, ఖమ్మం - 507002.



# డా. ఎన్.ఎస్. హార్డికార్ సేవలను స్మరించుకున్న కాంగ్రెస్ సేవాదళ్

## 51వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## – సేవాదళ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని మిద్దెల జితేందర్ పిలుపు



హైదరాబాద్: వాయిస్ టుడే కాంగ్రెస్ సేవాదళ్ వ్యవస్థాపకులు డా. ఎన్.ఎస్. హార్డికార్ 51వ వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు డా. హార్డికార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన సేవలు, త్యాగాలను నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ప్రజలను సమీకరించడం, క్రమశిక్షణతో కూడిన వాలంటీర్లను తీర్చిదిద్దడం, కాంగ్రెస్ కార్యక్రమాలకు సహకరించడం వంటి లక్ష్యాలతో సేవాదళ్ ఏర్పడిందని నాయకులు పేర్కొన్నారు. డా. ఎన్.ఎస్. హార్డికార్ సేవాదళ్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి యువతలో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవా భావాలను పెంపొందించేందుకు విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు.

అహింస, జాతీయ సమైక్యత, లౌకికవాదం, నిస్వార్థ ప్రజాసేవ వంటి విలువలను ప్రాతిపదికగా చేసుకుని సేవాదళ్ ముందుకు సాగిందని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాల్లో సేవాదళ్ కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, డా. హార్డికార్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, యువత సేవాదళ్ ద్వారా దేశసేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ఫలాలను సేవాదళ్ కార్యకర్తలు గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు, మార్గదర్శకత్వానికి అనుగుణంగా సేవాదళ్ శ్రేణులు సమష్టిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు కుమార్ రావు, సేవాదళ్ జనరల్ సెక్రటరీ బండి సురేందర్‌తో పాటు పలువురు సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్రోలియం, సహజవాయువు శాఖ అధ్యయన యాత్రలో ఎంపీ వద్దిరాజు



పరిశోధనా సంస్థలు పరిశ్రమలు కలిసి పని చేయడం ద్వారా దేశీయ సాంకేతికత మరింతగా అభివృద్ధి చెందడంతో పాటు కొత్త మేధో సంపత్తి,పేటెంట్లు, వాణిజ్య స్థాయి ఉత్పత్తి అవకాశాలు సృష్టించవచ్చని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం అధ్యయన యాత్రలో భాగంగా బుధవారం చమురు సంస్థల అధికారులు,వివిధ బ్యాంకుల ప్రతినిధులతో చెన్నైలో సమావేశమైంది.సంఘం ఛైర్మన్ సునీల్ దత్తాత్రే తర్కరే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై జరిగిన చర్చలో ఎంపీ రవిచంద్ర పాల్గొని తన అభిప్రాయాలు వెల్లడించారు.వివిధ రంగాలలో ఇథనాల్ మిశ్రమం ప్రభావంపై పెట్రోలియం, సహజవాయువు శాఖ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసీఎల్)అధికారులతో స్థాయీ సంఘం సభ్యులు చర్చించారు.అలాగే,సతాట్ (ూాూాూ)పథకం కింద ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రోత్సహించేందుకు చేపడుతున్న కార్యక్రమాలపై సమావేశంలో చర్చ జరిగింది.కంప్రెస్డ్ బయోగ్యాస్ (జదీ+) ప్రాజెక్టుల ఏర్పాటుకు అవసరమైన రుణ సౌకర్యాల విస్తరణపై పెట్రోలియం, సహజవాయువు,ఆర్థిక శాఖల అధికారులు, ఓఎన్జీసీ,స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ (సీడ్బీ),కెనరా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు (ఐఓబీ)ల ప్రతినిధులతో స్థాయీ సంఘం చర్చించింది.సమావేశంలో ఎంపీ రవిచంద్ర పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు. ఈ సందర్భంగా అధికారులు ఎంపీ వద్దిరాజుకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు.



# విద్యార్థుల భవిష్యత్‌కు అండగా నిలవడమే బిఆర్ఎస్ లక్ష్యం

**జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత – సురేష్**

ధర్మపురి, ఆగష్టు 26 (వాయిస్ టుడే) : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కల్వ కుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మ దినాన్ని పురస్కరించుకోని చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న 50 మంది విద్యార్థినుల విద్యా బాధ్యత లను స్వీకరించడం అభినందనీయమైన కార్యక్రమం అని, జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత – సురేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమ నిర్వహణ శుభ సందర్భంగా జగిత్యాల జిల్లాలోని జగిత్యాల పట్టణ కేంద్రంలో గల స్థానిక కృష్ణ నగర్ నకు చెందిన సాందరి కారి లహరి అనే విద్యార్థిని ప్రతిభావంతులైన 50 మంది విద్యార్థి నుల జాబితాలో జగిత్యాల జిల్లా నుండి ఎంపిక కావడం పట్ల ఆమె తమ హర్షంను వ్యక్తం చేశారు. విద్యార్థిని లహరి చిన్న నాటి నుంచే ఉన్నత చదువుల పైన ఆసక్తి కనబరుస్తూ.. కృషి పట్టుదలతో రాణిస్తూ అద్భుతమైన విద్యా ప్రతిభను కనబరిచిందని దావ వసంత – సురేష్ అన్నారు.

**సాందరి కారి లహరి విద్యా ప్రతిభ :**

ప్రభుత్వ విద్యా సంస్థ నుండి పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో 10 జీపీఏ సాధించడంతో పాటు, ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగం నుండి మొదటి సంవత్సరం 468 మార్కులు, రెండో సంవత్సరం 995 మార్కులు సాధించింది అని, అలాగే ఈఏఫీ సెట్ --2026లో 12,721 ర్యాంక్ సాధించి, ప్రస్తుతం హైదరాబాద్‌లోని వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (వివిఎన్ఆర్ విజేఐఈటీ)లో బీటెక్ సీఎసీఈ కోర్సులో మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తోంది అని వారు మీడియాకు తెలిపారు.

ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి సరైన ప్రోత్సాహం, ఆర్థిక సహకారం లభిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు అని వారు పేర్కొన్నారు. విద్య అనేది ప్రతి కుటుంబం, ప్రతి సమాజం భవిష్యత్తును మార్చ గల శక్తి అని, విద్యార్థుల కలలకు అండగా నిలవడం మనందరి భాధ్యత అని, అందులో భాగంగానే విద్యార్థిని సాందరి కారి లహరి యొక్క ఉన్నత విద్య అయినా బిటెక్ చదువు బాధ్యత లను కేటీఆర్ తీసుకున్నారు అని, దావ వసంత – సురేష్ అన్నారు. విద్యార్థిని సాందరి కారి లహరి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి, తల్లిదండ్రులకు, జగిత్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని దావ వసంత – సురేష్ ఆకాంక్షించారు. లహరిని ఎంపిక చేసినందుకు గాను వారి తల్లిదండ్రులు సాందరి కారి ఉమ – సురేష్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారక రామా రావు లతో పాటు, మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత – సురేష్, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాగుల స్వాతి – రాజు, సత్య నారాయణ లకు తమ హృదయ పూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
గురువారం 27 ఆగస్టు 2026

## సింగరేణి కార్మికులకు, రాఖీ కట్టిన బిజెపి నాయకురాలు సోమారపు లావణ్య



పెద్దపల్లి జిల్లా: ఆగస్టు.26 (వాయిస్ టుడే) గోదావరిఖని: రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈరోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు సోమరపు లావణ్య అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వాకిలిపల్లి సింగరేణి కోల్ మైన్స్‌లో సింగరేణి కార్మికులు, స్టాఫ్ మరియు అక్కడి నాయకులను కలిసి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఐటీఎన్ క్లైన్ కాలనీ చౌరస్తా లో ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోమారపు లావణ్య మాట్లాడుతూ.. "సిరుల సింగరేణి"గా పేరుగాంచిన సింగరేణి సంస్థ దేశానికి వెలుగులు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని, ఎండ, వానలను లెక్కచేయకుండా కష్టపడి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల సేవలు అభినందనీయమని అన్నారు. దేశ అభివృద్ధి కోసం తమ శ్రమను అందిస్తున్న ప్రతి సింగరేణి కార్మికుడిని అభినందిస్తూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు,కొమ్ము శ్రీనివాస్, , దాసరి శ్రీను, ఆరేగెళ్ల శ్రవణ్,కుమార ,ముల్గురి వీరయ్య, వెంకటి, స్వామి,సురేష్,ఏల్పూరి రాజయ్య,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వడ్డపల్లి భారతి, మహిళా మోర్చా నాయకురాలు పద్మ, వేల్పూరి సరిత, మంజుల,సుశీల,సుధాశ్రీ ధనలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణకూ ప్రాధాన్యం ఇవ్వాలి : డీఎస్పీ అరుణ్ కుమార్

భద్రాచలం, ఆగస్టు 26 (వాయిస్ టుడే) : భద్రాచలం పట్టణాన్ని పచ్చని వనంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. భద్రాచలం డీఎస్పీ ఎం. అరుణ్ కుమార్, సీఐ ఎం. నాగరాజు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని నిరంతరం సంరక్షించినప్పుడే పచ్చదనం విస్తరిస్తుందని పేర్కొన్నారు. భద్రాచలాన్ని పచ్చని నగరంగా తీర్చిదిద్దేందుకు గ్రీన్ భద్రాద్రి చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ఒక కార్యక్రమంగా కాకుండా వాటి సంరక్షణను నిరంతర బాధ్యతగా తీసుకోవాలని గ్రీన్ భద్రాద్రి సభ్యులు పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు ఆర్. రామకృష్ణ రెడ్డి, సెక్రటరీ రంజిత్ నాయక్, కోశాధికారి ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి, పూర్వ అధ్యక్షుడు డా. గోళ్ల భూపతి రావు, న్యాయ సలహాదారు పామరాజు తిరుమల రావు, మహిళా కార్యదర్శి సావిత్రి, ఎస్ఐ రామకృష్ణతో పాటు పోలీసు సిబ్బంది, గ్రీన్ భద్రాద్రి సభ్యులు పాల్గొన్నారు. ప్రతి పౌరుడు ఒక్క మొక్క నాటి.. భవిష్యత్తును కాపాడాలి" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. పచ్చని భద్రాచలం నిర్మాణంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు.



## నిర్మల్ పట్టణంలో ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 26: గౌస్ ఏ ఆజాం మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలో బుధవారం మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గదర్శకాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు. ఆయన బాటలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. సమాజ సేవలో కూడా యువకులు తమ పాత్ర పోషించాలని పేర్కొన్నారు. అనంతరం మహమ్మద్ ప్రవక్తను స్మరించుకుంటూ ఆయన నిజ జీవితంలో పాటించిన సూత్రాలు ఆచరణాలపై శ్లోకాలు, గీతాలు ఆలపిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరము అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మౌలాన అన్వర్ పాషా ఖాద్రి, కౌన్సిలర్ షేక్ ఫెరోజ్, మాజీ కౌన్సిలర్ అన్వర్ భాయ్, గౌస్ ఏ ఆజాం మీలాద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అశ్రార్ ఖాద్రి, ఉపాధ్యక్షులు మొహమ్మద్ లతీఫ్, ప్రధాన కార్యదర్శి ఇసాక్ అలీ ఖాద్రి, సహాయ కార్యదర్శి షేక్ రహ్మత్, కోశాధికారి ఇర్ఫాన్ ఉద్దీన్, జావీద్, మిస్బ రజా, ఆజాం రజా, గౌస్, ముషర్రాఫ్, అవైస్, అయాన్, అక్బర్, సల్మాన్, మిన్హాజ్, సలీం, శారిక్, ఇంతియాజ్, ముజ్తబ, ముబాషీర్, అమిన్ బాబా పాల్గొన్నారు.

# ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీతో క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఆగస్టు-26 (వాయిస్ టుడే): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లో కోచ్ బొల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ఎన్ఆర్ టేబుల్ టెన్నిస్, చెస్ స్పోర్ట్స్ అకాడమీని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ తో కలిసి అకాడమీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచి, ప్రతిభను గుర్తించి సరైన శిక్షణ అందిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. సుల్తానాబాద్ లో టేబుల్ టెన్నిస్, చెస్ క్రీడకు ప్రత్యేకంగా అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ ద్వారా స్థానిక విద్యార్థులు, యువ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ లభించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ మాట్లాడుతూ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు అకాడమీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడలతోపాటు విద్యలోనూ రాణించేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. అకాడమీని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోడం అజయ్, మున్సిపల్ కౌన్సిలర్ లు వర ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్బాయ్య గౌడ్,గరిగే శ్రీనివాస్ నీరుకుళ్ల సర్పంచ్ కాంపల్లి సతీష్, ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్‌శెట్టి తిరుపతి, పీఈటీ కార్యదర్శి దాసరి రమేష్, కుమార్, కిషోర్, జగిత్యాల టేబుల్ టెన్నిస్ కోచ్ శ్రీకాంత్, కరీంనగర్ టేబుల్ టెన్నిస్ కోచ్ గౌతమ్‌రెడ్డి, పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఇక్బాల్, కోశాధికారి గోపీకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు నరేష్, వెంకటేష్, శేఖర్, విద్యార్థులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## వివాహ వేడుకల్లో పాల్గొన్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



నర్సాపూర్ (వాయిస్ టుడే) : హత్నూర మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి గారి కూతురు వివాహంలో పాల్గొన్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా సాగాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## మీలాద్ ఉన్ నబీ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్

జహీరాబాద్, ఆగస్టు 26(వాయిస్ టుడే): జహీరాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానంలో మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం కుటుంబాల కోసం నిర్వహించిన నికాహ్ కార్యక్రమం, రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సిద్ధం ఉజ్వల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు నూతన దంపతులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించారు..మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పేదలకు అండగా నిలవడంతో పాటు, ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం మానవత్వానికి గొప్ప సేవ అని మొహమ్మద్ తన్వీర్ పేర్కొన్నారు. ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)చూపిన ప్రేమ,కరుణ,సేవా మార్గాలను ఆదర్శంగాతీసుకునిసమాజంలోని పేదలు, నిరుపేదలకు ప్రతి ఒక్కరూ తమవంతు సహాయంఅందించాలని ఆయనఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిలాద్ కమిటీ సభ్యులు,మతపెద్దలు,నాయకులు, కార్యకర్తలు,రక్తదాతలుతదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఆగస్టు-26 (వాయిస్ టుడే) : సుల్తానాబాద్ మండలంలోని మంచరామి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు పాల్గొని అర్హులైన ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని పేర్కొన్నారు..



## కేరళ స్కూల్‌లో ఘనంగా ఓనం వేడుకలు

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 26: ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ కేరళ స్కూల్‌లో ఓనం పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఓనం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. ప్రతి రాష్ట్రానికి, ప్రతి ప్రాంతానికి ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు ఉంటాయని అన్నారు. కేరళకు ఎంతో ప్రత్యేకమైన ఓనం పండుగను మన ఖానాపూర్‌లో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సంవత్సరానికి ఒకసారి వచ్చే ఓనం పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఈ పండుగ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను కూడా గౌరవిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పాఠశాల యాజమాన్యం నిర్వహించిన ఓనం వేడుకలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా మరోసారి కేరళ స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మరియు ఖానాపూర్ ప్రజలకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఓనం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఎ.చంద్రశేఖర్

ఝరాసంగం ఆగస్టు 26 (వాయిస్ టుడే) : ఝరాసంగంమండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి.కుమారుని వివాహ వేడుకలో లిమాజీ మంత్రివర్యులు డా॥ఎ.చంద్రశేఖర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ , మాజీ మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్ , జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్ , మాజీ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు , సర్పంచులు శివరాజ్ గారు, ప్రేమ్ రాథోడ్ , కౌన్సిలర్ మహేష్ కుమార్ , కాంగ్రెస్ నాయకులు సంగమేష్ , మొయిజ్ , గౌస్ ,సోహైల్,స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..




## సీఎంఆర్ఎఫ్ మంజూరైన రెండు లక్షల ఎల్ఓసీ అందజేసిన జహిరాబాద్ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, ఆగస్టు 26 (వాయిస్ టుడే) : అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొగుడంపల్లి మండలం అసద్‌గంజ్‌కు చెందిన చెంగల్ దేవేందర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.2 లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరైంది. అత్యవసర వైద్య చికిత్స కోసం మంజూరైన ఈ ఎల్ఓసీని బుధవారం జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు లబ్ధిదారుడికి అందజేశారు.ఎమ్మెల్యే క్యాంపు జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్‌రెడ్డి సమక్షంలో ఎల్ఓసీని దేవేందర్‌కు అందించారు. ఈ సందర్భంగా దేవేందర్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి, వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే మాణిక్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు... పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

## ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలి

### నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి. చంద్రశేఖర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 26 నిర్మల్: ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం నుండి ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు బుధవారం రోజు నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపేద బీసీ విద్యార్థులకు సంబంధించి గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల కాక చదువుకుంటున్నటువంటి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు మరోవైపు రాష్ట్రంలో చదువుకుంటున్నటువంటి 6 లక్షల మంది విద్యార్థులకు సంబంధించి సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయలు బకాయిలు విడుదల కావలసి ఉందని వాటిని వెంటనే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారి ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కోకన్వీనర్లు కత్రోజు అశోక్ చారి, సిరికొండ రమేష్, కొట్టూరి కిషన్, పండరీనాథ్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు మరకంటి జీవన్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..



# మూడు దశాబ్దాల సేవా ప్రస్థానం... వేలాది చిరునవ్వులకు చిరునామా

## - రవిచంద్ర సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల



మహబూబాబాద్ (వాయిస్ టుడే ) ఆగష్టు 26: మహబూబాబాద్ ప్రజలతో మూడు దశాబ్దాలుగా ఆత్మీయ అనుబంధాన్ని కొనసాగిస్తూ నమ్మకానికి, నాణ్యమైన వైద్యసేవలకు ప్రతీకగా నిలిచిన రవిచంద్ర సూపర్ స్పెషాలిటీ సరిగ్గా 30 సంవత్సరాల క్రితం... మహబూబాబాద్‌లోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ కాంప్లెక్స్‌లోని ఒక చిన్న గదిలో... యువ దంతవైద్యుడు డాక్టర్ అనీల్ గుప్త సంకల్పంతో రవిచంద్ర దంతవైద్యశాల తన తొలి అడుగు వేసింది.

ప్రముఖ దంతవైద్య నిపుణులు డాక్టర్ కేఎల్‌వీ ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభమైన ఆ చిన్న వైద్యశాల... నేడు ఒక గొప్ప వైద్య సంస్థగా ఎదిగి, తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపును సాధించడం వెనుక... మూడు దశాబ్దాల అంకితభావం, కృషి, సేవాభావం ఉన్నాయి.

"రవిచంద్ర"... పేరు చిన్నదే అయినా, దాని వెనుక ఉన్న భావం ఎంతో గొప్పది.

తండ్రి రవీందర్ గుప్త పేరులోని "రవి"... తల్లి చంద్రకళ పేరులోని "చంద్ర"... ఈ రెండు పేర్లను కలిపి... తన తల్లిదండ్రుల జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపేలా డాక్టర్ అనీల్ గుప్త పెట్టుకున్న పేరు "రవిచంద్ర". అది కేవలం ఒక ఆసుపత్రి పేరు కాదు...

తల్లిదండ్రులపై ఆయనకున్న ప్రేమకు ప్రతీక... కుటుంబ విలువలకు నిదర్శనం... తన మూలాలను ఎప్పటికీ మరచిపోని వ్యక్తిత్వానికి అద్దం.

మూడు దశాబ్దాల ఈ ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా... వెనుకడుగు వేయకుండా ముందుకు సాగారు డాక్టర్ అనీల్ గుప్త

తన తాత, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ బీవీన్ గుప్త స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని... వైద్య సేవలతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలకు కూడా తన వంతు సహకారం అందించారు.

వైద్యరంగంలో నిరంతర అభ్యాసం... ఆధునిక సాంకేతికతపై అవగాహన... రోగుల పట్ల ఆత్మీయత... సేవ పట్ల నిబద్ధత... ఈ విలువలతో అంచెలంచెలుగా ఎదుగుతూ... రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, పురస్కారాలను ఆయన అందుకున్నారు. ఒకప్పుడు చిన్న గదిలో ప్రారంభమైన రవిచంద్ర దంతవైద్యశాల... నేడు ఆధునిక సదుపాయాలతో కూడిన రవిచంద్ర సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాలగా రూపుదిద్దుకుని... మహబూబాబాద్ పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెడుతోంది. ఈ విజయం ఒక్క రోజులో సాధించినది కాదు... ఇది 30 సంవత్సరాల కఠోర శ్రమకు ప్రతిఫలం... ఇది వేలాది మంది రోగుల విశ్వాసానికి ప్రతిబింబం... ఇది డాక్టర్ అనీల్ గుప్త అంకితభావానికి నిదర్శనం.



# పచ్చదనం.. భవితరాలకు మోక్షం

## త్రివేణి వనంలో మొక్కలు నాటిన విద్యాభారతి హైస్కూల్ విద్యార్థులు

## వన సందర్శిని కార్యక్రమంలో పాల్గొన్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

ఝరాసంగం, ఆగస్టు 26 (వాయిస్ టుడే): జహీరాబాద్ నియోజకవర్గంలోని త్రివేణి వనంలో విద్యాభారతి హైస్కూల్ విద్యార్థులు మొక్కలు నాటారు. వన సందర్శిని కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పచ్చదనం భవితరాలకు మోక్షమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించేందుకు బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కల పెంపకంతో పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని, తమ ఇళ్ల వద్ద, పాఠశాలల్లో, పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని అధికారులు సూచించారు. పచ్చదనం పెంపొందించడంలో విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, ఎమ్మార్వో, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్యామ్ సుందర్, మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, వైస్ చైర్మన్ శిరీష సుందర్ రెడ్డి, విద్యాభారతి ఎండీ కృష్ణారెడ్డి, విద్యార్థులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు. పాఠశాల యజమాన్యం ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన అంశంపై ఓబీసీల హక్కుల కోసం గళమెత్తిన ఖర్గే రాహుల్ గాంధీలకు అభినందనలు

## టిజిఎస్ రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర



హనుమకొండ(వాయిస్ టుడే)ఆగస్టు26: దేశంలో కులగణనను శాస్త్రీయంగా సమగ్రంగా నిర్వహించాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ ద్వారా స్పష్టంగా తెలియజేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర అభినందించారు. ప్రస్తుత కులగణన విధానంలో వెనుకబడిన వర్గాలు (ాదీజ) అనే పదాన్నే చేర్చకపోవడం ఆందోళనకరమైన అంశమని దీనివల్ల దేశంలో ఓబీసీల వాస్తవ జనాభా ఎంత అన్నది కచ్చితంగా తెలుసుకునే అవకాశం దెబ్బతినే ప్రమాదం ఉందని ఖర్గే రాహుల్ గాంధీ ప్రధానికి రాసిన లేఖలో ప్రస్తావించారన్నారు. ఒకే కులానికి ప్రాంతాలను బట్టి వేర్వేరు పేర్లు ఉపకులాలు భాషాపరమైన పేర్లు ఉండే అవకాశం ఉన్నందున ఓపెన్ ఎండెడ్ విధానానికి బదులుగా కులాల ప్రామాణిక జాబితాను రూపొందించి డ్రాప్‌డౌన్ విధానంలో వివరాలు సేకరించాలని వారు సూచించడం స్వాగతించదగిన విషయమని రాజేష్ ఖన్నా గంగపుత్ర పేర్కొన్నారు. ఓబీసీ వర్గాల సామాజిక ఆర్థిక విద్యా పరిస్థితులను అర్థం చేసుకోవడానికి కచ్చితమైన జనాభా గణాంకాలు ఎంతో అవసరం సామాజిక న్యాయం విద్య ఉద్యోగాలు రిజర్వేషన్లు సంక్షేమ పథకాల రూపకల్పనకు సరైన కులగణన కీలకం ఈ అంశాన్ని జాతీయ స్థాయిలో బలంగా ప్రస్తావించిన మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీలకు తెలంగాణ గంగపుత్ర సంఘం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం అని రాజేష్ ఖన్నా గంగపుత్ర అన్నారు. తెలంగాణ బీహార్ కుల సర్వేలలో అనుసరించిన విధానాలను పరిగణనలోకి తీసుకుని అన్ని వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగేలా సమగ్రంగా కులగణన నిర్వహించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.




# మదర్ థెరిసాకు ఘన నివాళులు

## ఫాతిమా నగర్‌లో మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు

కాజీపేట, ఆగస్టు 26 (వాయిస్ టుడే): కాజీపేట ఫాతిమా నగర్‌లో మదర్ తెరిసా 116వ జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ ఆరూరి సాంబయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరూరి సాంబయ్య మాట్లాడుతూ మదర్ తెరిసా చూపిన శాంతి, సేవా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, సమాజ సేవలో భాగస్వాములై పేదలు, నిరుపేదలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. మానవ సేవే మాధవ సేవగా భావించి సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొడవటి రవి, పాస్టర్ మంద కుమార్, ఈసంపల్లి బాబు, దయాకర్, దాసరి నవీన్ కుమార్, మునిగాళ్ల బాబు, అనిల్, అనిల్ కుమార్, వినోద్ కుమార్, వేణుగోపాల్, ఇప్ప శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుచేయాలి

## సిపిఐ తొరూరు మండల కార్యదర్శి బందు మహేందర్

తొర్రూరు, ఆగస్ట్ 26 వాయిస్ టుడే : అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ తొర్రూర్ మండల మహాసభ లయన్స్ భవనంలో బూర్గు వీరేశం అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన అఖిలభారత యువజన సమాఖ్య , సిపిఐ తొరూరు మండల కార్యదర్శి బందు మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జలగం ప్రవీణ్ మాట్లాడుతూ మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశాడని విభజన హామీ చట్టంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంతవరకు నాణ్యత లేదని దాత వేస్తున్నారని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే మహబూబాబాద్ జిల్లా ప్రజలకు సుమారు 20వేల మందికి ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు దున్నపోతు మీద వర్షం పడ్డట్టే బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్ర హక్కులను ఢిల్లీలో అడగడంలో పూర్తిగా విఫలమయ్యారని రానున్న కాలంలో అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల కోసం ఉధృతం బయ్యారం ఉక్కు పరిశ్రమ ఉద్యమం చేస్తామన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆగస్టు 27న అఖిలభారత యువజన సమైక్య జిల్లా మహాసభ మహబుబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతుందని ఈ మహాసభకు గార్ల మండలం నుంచి యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తొర్రూర్ మండల ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బూర్గు వీరేష్ ,పెరబోయిన క్రాంతికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం 9 మందితో కమిటీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు గణపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్ కుమార్, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కోటగిరి యాకాంతం శివప్రసాద్, పత్తి శివ, ఎడెల్లి మురళి, లోకేష్, బానోత్ రమేష్ ఉదయ్,రాంబాబు, వేణు,శ్రీకాంత్,అనిల్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోడెల సంరక్షణ లో నిర్లక్ష్యానికి తావు లేదు

## గోశాలను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్ట్ 26 (వాయిస్ టుడే): వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు సమర్పించే కోడెలు, ఆవుల సంరక్షణ లో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఇటీవల గోశాల లో ఐదు కోడెలు మృతి చెందిన ఘటనపై సమగ్ర విచారణ కు ఆదేశించామని, మానవ తప్పిదం లేదా అధికారుల నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్త గా వచ్చే కోడెలను 15 రోజుల పాటు క్వారంటైన్ లో ఉంచి, వయసు ఆధారం గా గ్రేడింగ్ చేయడం తో పాటు చిన్న, పెద్ద కోడెలను వేర్వేరు గా సంరక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం లో పరిశుభ్రత, పశుగ్రాసం, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వేములవాడ లో ఆధునిక సౌకర్యాల తో నూతన గోశాల నిర్మాణానికి 40 ఎకరాల స్థలం సేకరించి, క్యాబినెట్ ఆమోదం పొందినట్లు తెలిపారు. త్వరలో నే నిర్మాణ పనులు ప్రారంభించి నూతన గోశాల ను అందుబాటు లోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసం మనోభావాలను గౌరవిస్తూ రాజన్న కు సమర్పించే ప్రతి కోడెను బాధ్యత గా సంరక్షించ డమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

## - శంభునిపేట సెంటర్లో జరిగిన ప్రమాదం

## - ప్రమాదానికి కారణమైన కారును మిల్స్ కాలనీ పిఎస్‌కు తరలించిన పోలీసులు

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 26 : వరంగల్ నగరంలోని శంభునిపేట ప్రధాన రహదారి లో ఈనెల 24న రాత్రి రోడ్డు ప్రమాదం జరిగి ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన ఆలస్యంగా తెలిసింది . ప్రమాదానికి గురైనటువంటి నర్సంపేట మండలం చిన్న గురజాల గ్రామానికి చెందిన పుప్పాల భీమయ్య, పుప్పాల అమ్మాయి శతగాత్రులు తెలిపిన వివరాల ప్రకారం 24న సోమవారం నాడు రాత్రి సుమారు 10 గంటలకు తమ బైకుపై భార్య భర్తలు ఇద్దరు వరంగల్ వైపు నుండి శంభునిపేటకు వచ్చి అపోలో ఫార్మసీ వద్ద మూల తిరుగుతుండగా ఖమ్మం రోడ్డు వైపు నుంచి వేగంగా వచ్చిన కారు (ఏపీ 40 ఎంపీ 8766) బైకును ఢీకొట్టడంతో ఇద్దరు కిందపడిపోయారు. దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అక్కడ ఉన్నటువంటి స్థానికులు, డ్యూటీలో ఉన్నటువంటి పోలీసులు ఆటోలో రోహిణి ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైనటువంటి కారును మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటన విషయమై బాధితులు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఈనెల 25న ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు.



# మిలాద్- ఉన్ -నబీ సందర్భంగా అన్నదాన కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 26 : వరంగల్ తూర్పు ఖిలా వరంగల్ ఈద్గా లో బుధవారం మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్ -ఉన్ -నబీ సందర్భంగా తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ యం ఏ.జబ్బర్ ఆధ్వర్యంలో 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ యం ఏ.జబ్బర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మిలాద్ ఉన్ నబి సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, సోదర భావం, మానవత్వం ఐక్యత వంటి విలువలను ప్రతి ఒక్కరు ఆచరించాలని మొహమ్మద్ ప్రవక్త అందరినీ చల్లగా చూడాలని ఈ సందర్భంగా వేడుకున్నారు. వచ్చే సంవత్సరశీ మరింత గొప్పగా కార్యక్రమాన్ని నిర్వహించి పేద ప్రజలకు సేవ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండి చాంద్ పాషా, హసన్ అలీ బేగ్, దస్తగీర్, మాషిక్, రఫిక్, షర్ఫుద్దీన్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్‌ను పరామర్శించిన చల్లా పరామర్శ

హనుమకొండ, ఆగస్టు 26(వాయిస్ టుడే): పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్ట్ ఓదెల శివ తండ్రి బిక్షపతి మృతిచెందిన విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి నివాసానికి వెళ్లి జర్నలిస్ట్ ఓదెల శివ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిక్షపతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి, సౌభ్రాతృత్వంతో పండుగలు నిర్వహించుకోవాలి

## మిలాద్-ఉన్-నబి పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు

## ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 26 (వాయిస్ టుడే): జిల్లా వ్యాప్తం గా మిలాద్-ఉన్-నబి పండుగ ను పురస్క రించుకుని ముస్లిం సోదరులు నిర్వహిం చిన ర్యాలీలు శాంతియుత వాతా వరణం లో జరిగాయని,జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.ఈ సందర్భం గా జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబి పండుగ శుభాకాంక్షలు తెలిపి కీర్ పంపిణీ చేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా మత సామర స్యానికి ప్రతీకగా నిలుస్తోందని, హిందూ ముస్లిం సోదరులు భిన్నత్వం లో ఏకత్వాన్ని చాటుతూ అన్ని పండుగల ను పరస్పర సహకారంతో, సోదర భావం తో నిర్వహించుకోవడం అభినంద నీయమన్నారు. మిలాద్ ఉన్-నబి వేడుకల సందర్భంగా జిల్లా వ్యాప్తం గా పోలీస్ శాఖ ఆధ్వర్యం లో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసి ర్యాలీ సజావుగా జరిగేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టామన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
గురువారం 27 ఆగస్టు 2026



## ఆధ్యాత్మిక అభివృద్ధికి మరో ముందడుగ

జగిత్యాల జిల్లా, ఆగస్ట్ 26 (వాయిస్ టుడే): జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధి లోని కథలాపూర్ మండలం సిరికొండ గ్రామం లో 50 లక్షల జ+ఖీ నిధుల తో నిర్మించనున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు.సిరి కొండ గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచే ఈ ఆలయ నిర్మాణంతో భక్తులకు మరింత మెరుగైన వసతులు అందుబాటు లోకి రానున్నాయి.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి, ఆలయాల పరిరక్షణ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లో ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



## రిషి కాన్వెంట్ పాఠశాలలో టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్

కరీంనగర్,ఆగస్టు 26(వాయిస్ టుడే): ఉపాధ్యాయులు నిత్యం విషయ సంగ్రహణ చేయడం వల్లనే విద్యార్థులకు న్యాయం చేకూర్చినవాళ్ళం అవుతామని రిషి కాన్వెంట్ పాఠశాల కరస్పాండెంట్ చెన్నప్ప ఉపాధ్యాయులకు సూచించారు.ఉమ్మడి జిల్లా మార్కెటింగ్ హెడ్ మర్రి రమేష్ ఆధ్వర్యంలో మాతృశ్రీ పబ్లికేషన్స్ పబ్లిషర్స్ ఏర్పాటు చేసిన టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యులు నిత్యం తమ తమ పాఠ్యాంశాల్లో నూతన విషయాలు తెలుసుకోవాలని అన్నారు.ట్రైనర్ సవిత ఆధ్వర్యంలో ఉపాధ్యాలకు విషయ సంగ్రహణలో మెళు కువలు,మరియు విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన చర్యలు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గీత,ఉపాద్యాయులు పాల్గొన్నారు.



## మానవాళి సత్ప్రవర్తనతో ఉండాలని మహమ్మద్ ప్రవక్త బోధనలు

కరీంనగర్, ఆగస్టు 26 (వాయిస్ టుడే): మానవాళికి తన బోధనలతో మేలు చేసిన ముహమ్మద్ ప్రవక్త జన్మదినం,మిలాద్ ఉన్ నబీ వేడుకలు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ముస్లింలు మసీదుల్లో ప్రార్థనలు,సందేశాలు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు.అలాగే నాకా చౌరస్తా నుంచి మర్కజీ మీలాది కమిటీ ఫరీద్ బాబా ఆధ్వర్యంలో నగర పురవీధుల గుండా చేపట్టిన భారీ ర్యాలీలో కాంగ్రెస్ నాయకుడు నరేందర్రెడ్డి పాల్గొన్నారు.ముహమ్మద్ ప్రవక్త బోధనలను నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు.యూసఫ్ ఖాద్రి ఆధ్వర్యంలో మరో వర్గం భారీ ర్యాలీ చేపట్టింది



# ప్రజావాణితో మార్గం సుగమం

**-పొలానికి దారి సమస్యపై ఈ నెల 3న కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ఫిర్యాదు**

**-కలెక్టర్ ఆదేశాల తో సమస్య కు పరిష్కారం.. 25 ఏళ్ల తర్వాత పొలంలో వరినాట్లు.**

**-తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల రైతు హర్షం.**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 26 (వాయిస్ టుడే): దశాబ్దాలు గా ఇబ్బందులు పడుతున్న పొలానికి దారి సమస్య కు ప్రజావాణి ద్వారా పరిష్కారం లభించింది. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు అందించిన దరఖాస్తుపై వెంటనే స్పందించి సంబంధిత రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్య కు మార్గం సుగమమైంది.తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన సందిరి రాజు కు సర్వే నంబర్ 173 లో 2 ఎకరాల 20 గుంటల భూమి ఉంది. అయితే తన పొలానికి వెళ్లేందుకు సరైన దారి లేకపోవడంతో దాదాపు 25 ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. దీంతో తన భూమి ని సాగు చేయ లేక బీడు గానే ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్య పై సందిరి రాజు కుటుంబ సభ్యులు ఈ నెల 3 న ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌ను కలిసి తమ సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సమస్యను పరిష్కరించాలని తంగళ్లపల్లి మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

నెర వేరిన కల.. పొలంలో నాట్లు

కలెక్టర్ ఆదేశాల మేరకు తంగళ్లపల్లి మండల రెవెన్యూ అధికారులు జిల్లెల్ల గ్రామానికి చేరుకుని సందిరి రాజు తన పొలానికి చేరుకునేలా దారి సమస్యను పరిష్కరించారు. దీంతో సుమారు 25 ఏళ్ల తర్వాత తన పొలాన్ని సాగు చేసుకునే అవకాశం లభించింది. దారి సమస్య పరిష్కారం కావడంతో సందిరి రాజు తన పొలాన్ని దున్ని సంతోషంగా వరి నాట్లు వేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యను ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిష్కరించారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి సాగు చేసుకునే అవకాశం కల్పించినందుకు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





## కన్నుల పండువగా తాపాల లక్ష్మీనరసింహస్వామి తిరుకల్యాణ మహోత్సవం

తిమ్మాపూర్,ఆగస్టు 26(వాయిస్ టుడే): మండలంలోని మహాత్మా నగర్ పరిధిలోని స్వయంభు శ్రీ శ్రీ శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి 22వ అధ్యయన బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.బ్రహ్మోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ తిరునగరి విష్ణువర్ధన స్వామి,వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి నేతృత్వంలో స్వయంభు శ్రీ శ్రీ శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి తిరుకల్యాణ మహోత్సవం అత్యంత శాస్త్రోక్తంగా జరిగింది.ఈ దివ్య కల్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి,కరీంనగర్ జిల్లా నలుమూల నుండి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణతో పాటు,సామూహిక అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల కోసం ఆలయాన్ని విద్యుత్ కాంతులతో పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ భారీ ఏర్పాట్లు చేశారు.

## కేరళ పాఠశాలలో ఘనంగా 'ఓణం' వేడుకలు



జమ్మికుంట ఆగస్టు 26 (వాయిస్ టుడే) : జమ్మికుంట మండలం లోని స్థానిక కేరళ పాఠశాలలో ఓణం పండుగ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కేరళ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను పాఠశాలలో ప్రతి ఏటా శ్రావణ మాసంలో ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. వేడుకల్లో భాగంగా పాఠశాల చైర్మన్ కే ఏస్ బెన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతో పాటు వివిధ ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించడానికే ఇటువంటి పండుగలను పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**నగరవ్యాప్తంగా కేక్ కటింగ్‌లు, ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమాలు**



కరీంనగర్,ఆగస్టు 26(వాయిస్ టుడే): నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు బుధవారం నగరవ్యాప్తంగా ఘనంగా జరిగాయి.ఉదయం నుంచే బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు,కార్యకర్తలు, అభిమానులు,నగర ప్రజలు పెద్ద సంఖ్యలో మేయర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ భారీ కేక్‌ను కట్ చేశారు. నాయకులు,కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. అనంతరం శివభక్త హనుమాన్ దేవాలయం,కోదండ రామాలయం, మహాశక్తి దేవాలయంలో మేయర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని,కరీంనగర్ నగరం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని దేవుడిని,అమ్మవారిని ప్రార్థించారు.మహాశక్తి దేవాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశీస్సులు తీసుకున్నారు.

మేయర్ జన్మదినోత్సవం సందర్భంగా తీగలగుట్టపల్లి లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, వెంకటాద్రి హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉచిత వైద్య సేవలు,ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.తదుపరి బీజేపీ పశ్చిమ జోన్ ఆధ్వర్యంలో వివేకానంద చౌరస్తా వద్ద అభిమానులు,కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మేయర్ పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు,స్థానికులు మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నగర పాలక సంస్థ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 39 కిలోల భారీ కేక్‌ను మేయర్ కొలగాని శ్రీనివాస్ కట్ చేశారు.పార్టీ నాయకులు,కార్పొరేటర్లు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.మేయర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు ప్రాంతాల్లో అభిమానులు, పార్టీ కార్యకర్తలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



ఇందులో భాగంగా బస్టాండ్ చౌరస్తా వద్ద దేవరకొండ అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ పాల్గొని ప్రజలకు స్వయంగా అన్నప్రసాదం అందించారు.అలాగే కార్పొరేటర్లు ఏపీపీ చంద్ర,తోట అనిల్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీలోని వీరబ్రహ్మేంద్ర వృద్ధుల ఆశ్రమంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు.నగరపాలక సంస్థ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు,అధికారులు,మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో మేయర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చింతకుంట శాంతినగర్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు,బీజేపీ నాయకులు,యువకులు, కార్యకర్తలు,అభిమానులు మేయర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా నగరవ్యాప్తంగా నిర్వహించిన వేడుకలు,సేవా కార్యక్రమాలు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని తెలిపారు.నాపై ప్రేమాభిమానాలు చూపుతూ ఆశీర్వదించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,నగర ప్రజలకు,పార్టీ నాయకులు,కార్పొరేటర్లు, కార్యకర్తలు,అభిమానులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రజలు చూపుతున్న ఆదరణ నాకు మరింత బాధ్యతను పెంచుతోంది. వారి ఆశీస్సులతో కరీంనగర్ నగర సమగ్ర అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తాను అని మేయర్ పేర్కొన్నారు.నగరంలో మెరుగైన మౌలిక వసతుల కల్పన,పరిశుభ్రత,పారిశుద్ధ్య నిర్వహణ,ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.మేయర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరవ్యాప్తంగా నిర్వహించిన కేక్ కటింగ్‌లు,ప్రత్యేక పూజలు,ఉచిత వైద్యశిబిరాలు,అన్నదాన కార్యక్రమాలు,మొక్కలు నాటే కార్యక్రమాలు తదితర సేవా కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, నగర ప్రజలు మేయర్ కొలగాని శ్రీనివాస్ కు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**